

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

ముగిసిన వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): శ్రీలాపార్క్‌ప్రైడ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, నిత్యహోమం, మహాపూర్ణాహుతి, వసంతోత్సవం, బలిహరణ, చక్రస్నానం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండల్‌రావు, కాలనీ అధ్యక్షుడు అల్లూరి మురళీకృష్ణ, తుమ్మల వినయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వేణు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, మే 3(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీనిచ్చారు. ఫతేనగర్ శోభనా కాలనీకి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు కిరణ్‌గుప్త తండ్రి శ్రీరాములుగుప్తా అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి కిరణ్‌ను పరామర్శించారు. శ్రీరాములు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ కార్యదర్శి ఖాజా, పార్టీ నాయకులు ఉన్నారు.



కమ్యూనిటీ హాల్‌లోని సమస్యలను పరిష్కరించాలని అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కమ్యూనిటీ హాల్‌లో సమస్యలను పరిష్కరించండి

- బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లోని అంబేడ్కర్ భవన కమ్యూనిటీ హాల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనీలో ఉన్న అంబేడ్కర్ భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. కమ్యూనిటీ హాలులో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలు భవనాన్ని సద్వినియోగం చేసుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, బీఆర్ఎస్ నాయకులు కృష్ణమూర్తి, అసోసియేషన్ సభ్యులు నర్సింగ్‌రావు, సురేశ్ కుమార్, పవన్, వెంకట్‌రాజ్, రాము, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అరబ్బా బాబా దర్గాలోని శ్మశానవాటిక వద్ద పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

దర్గా శ్మశానవాటికలో అభివృద్ధి పనులు ప్రారంభం

ఫతేనగర్, మే 3(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక కృషితోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతున్నాయని కార్పొరేటర్ పగడాల సతీశ్‌గౌడ్ అన్నారు. ఫతేనగర్ డివిజన్‌లోని శోభనాకాలనీ అరబ్బా బాబా దర్గాలోని శ్మశానవాటికలో రూ.15లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ సతీశ్ శనివారం ప్రారంభించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీ యూసుఫ్, వహీద్, మతీన్, సలీం ఫయాజ్, సురేందర్‌నాయుడు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్

హైదర్‌నగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. హైదర్‌నగర్ జాతీయ రహదారి కళామందిర్ బస్టాపులో వీరూయాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శనివారం రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నాయకులు, బీసీ, ఎస్సీ, మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, మే 3 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలను శనివారం రైల్వే అధికారులు వెల్లడించారు. వారు తెలిపిన సమాచారం ప్రకారం.. ++ గుర్తు కల్గిన ట్రైను సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే గత నెల 20 నుంచి పునరుద్ధరించినవి. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు అవటం, సమయ సూచికలో మార్పుల కొరకు స్టేషన్ అధికారులను సంప్రదించాలని రైల్వే అధికారులు తెలిపారు.

లింగంపల్లి వైపు..
ఉదయం 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 09:02, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++
రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++
అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమ వైపు..
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36
రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:3++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు:
ఉదయం 10:3, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36


- ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు షురూ
- మండలంలో రెండు స్కూళ్ల ఎంపిక
- 15 రోజుల పాటు నిర్వహణ
- ఇండోర్ గేమ్స్, స్పోకెన్ ఇంగ్లిష్, ఇతర అంశాల్లో ప్రత్యేక శిక్షణ



సమ్మర్ క్యాంపులో డ్యాన్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు

సమ్మర్ స్పెషల్

వేసవి సెలవులు.. సృజనాత్మక శిబిరాలు



విద్యార్థులకు యోగా నేర్పిస్తున్న టీచర్

బాలానగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి మెళకువలు నేర్పించేందుకు విద్యాశాఖ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు పదిహేను రోజుల పాటు శిక్షణ అందించనున్నారు. విద్యార్థులు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా ఇండోర్ గేమ్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్, స్పోకెన్ ఇంగ్లిష్, యోగా, పెయింటింగ్, తదితర వాటిల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.

పిల్లలను సమ్మర్ క్యాంపులకు పంపండి



పిల్లలకు చదువుతో పాటు సృజనాత్మక నైపుణ్యం అవసరం. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు అందులో మెళకువలు నేర్పించేందుకు విద్యాశాఖ సమ్మర్ క్యాంపు ప్రారంభించింది. పిల్లలను ఇంటి వద్ద ఉంచకుండా వేసవి శిక్షణ శిబిరానికి పంపండి. వాళ్లకు నచ్చింది నేర్చుకుంటారు. ఉదయాన్నే కావున ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది.
- హరిచందర్, బాలానగర్ మండల విద్యాధికారి

సమ్మర్ క్యాంపు షురూ

ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ అందించేందుకు గాను మండలానికి రెండు స్కూళ్లను విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. బాలానగర్ మండలంలో బాలానగర్ జిల్లా పరిషత్ హైస్కూల్, బబ్బుగూడా జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఎంపిక చేశారు. ఆ రెండు స్కూళ్లలో మే 1 నుంచి శిక్షణ ప్రారంభమైంది. ఈ నెల 15వరకు శిక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. వంద మంది విద్యార్థులకు ఒక వాలంటీర్‌ను నియమించి వారి ద్వారా శిక్షణ అందిస్తున్నారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ విద్యార్థులు ఎవరైనా ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని విద్యా శాఖ అధికారులు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. రోజూ వారిగా శిక్షణకు సంబంధించిన ఫొటోలు ప్రధానోపాధ్యాయులు.. ఎంఈవోలకు పంపాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పలు అంశాల్లో ప్రత్యేక శిక్షణ



బాలానగర్ జిల్లా పరిషత్ స్కూల్‌లో ఇండోర్ గేమ్స్ ఆడుతున్న విద్యార్థులు

వేసవి సెలవులను విద్యార్థులను సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలలో పలు అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఇండోర్ గేమ్స్, యోగా, స్పోకెన్ ఇంగ్లిష్, స్టోరీ టెల్లింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఫిజికల్ వెల్‌నెస్ యాక్టివిటీస్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మెహందీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ తదితర వాటిని నేర్పిస్తున్నారు. ఉదయం రాగానే మొదట విద్యార్థులకు వ్యాయామం, యోగా నేర్పిస్తారు. ఆ తర్వాత పిల్లలకు వారికి నచ్చిన దాంట్లో శిక్షణ అందిస్తున్నారు. విద్యాశాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని అధికారులు చెబుతున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్నారని వారు తెలిపారు.



బబ్బుగూడ స్కూల్‌లో పెయింటింగ్ నేర్చుకుంటున్న విద్యార్థులు

ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు
- వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ఓల్డుబోయినపల్లి, మే 3 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్ఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల ఫౌండర్ మర్రి లక్ష్మారెడ్డి సూచించారు. ఎముకలు, కండరాలు దృఢంగా ఉండాలంటే వెయిట్ లిఫ్టింగ్ లాంటి వ్యాయామం చేయాలని వారు అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ మల్లికార్జునాకాలనీ భాగ్యశ్రీ గార్డెన్‌లో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ -2025, తెలంగాణ ఓపెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. వెయిట్ లిఫ్టింగ్‌లో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. అనంతరం క్రీడాకారులకు ఆల్‌ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు రమేశ్‌బాబు, కోశాధికారి శేషుయాదవ్, అనిల్ యాదవ్, అరుణ్‌యాదవ్, విక్రమ్, రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు ఇర్ఫాన్, హరినాథ్, కర్రె జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావును సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న క్రీడా పోటీల నిర్వాహకులు



సేవాలాల్‌నగర్ శ్మశానవాటికలోని సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

పేదలకు వరం.. సీఎం సహాయనిధి

కూకట్‌పల్లి, మే 3 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో మూసాపేట డివిజన్ మోతీనగర్‌కు చెందిన సుదర్శన్ బాబుకు మంజూరైన రూ.3లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం వారి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

శ్మశానవాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీకాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు హామీనిచ్చారు. చెరువుల్లోని పూడికతీత మట్టిని బాలాజీ నగర్ డివిజన్‌లోని సేవాలాల్ నగర్‌ను ఆనుకుని ఉన్న శ్మశానవాటికలో డంపు చేశారు. సమస్యను సేవాలాల్‌నగర్, రాఘవేంద్రకాలనీ, కైత్లాపూర్ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావుతో కలిసి శనివారం శ్మశానవాటికను ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించారు. తక్షణమే ఇక్కడ ఉన్న మట్టిని తొలగించాలని అధికారులను ఆయన ఆదేశించారు. శ్మశానవాటిక చుట్టూ ప్రహరిగోడ నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రతన్, కైలా, భీమారావు, స్వామిగౌడ్, యాదయ్య, సంతోశ్, వీరప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 38, క్యాబేజీ 10, బీన్స్ 75, క్యారెట్ 21, గోబిపువ్వు 23, దొండకాయ 23, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 18, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 16, మామిడికాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 40, లోబా 13, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు కార్మికులకు ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్ వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శనివారం తెలిపారు. పిక్సెస్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఆడపడుచుల వివాహాలకు ప్రభుత్వం అండ

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కూకట్‌పల్లి, వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీలకు చెందిన 71 మంది లబ్ధిదారులకు రూ.71,08,236 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరయ్యాయి. శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, పేదంటి ఆడబిడ్డలకు పెద్దన్నగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, అష్రాప్, బాలనర్సయ్య, అక్కిరెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

- బీహెచ్ఈఎల్ నేషనల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రెహమాన్
- ఘనంగా ఐఎన్‌టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవం

భెల్‌కాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల పరిరక్షణ, సాధన కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘం బీహెచ్ఈఎల్ నేషనల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రెహమాన్ పేర్కొన్నారు. ఐఎన్‌టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని యూనియన్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం 3 మే 1947లో ఐఎన్‌టీయూసీ ఏర్పడిందని, అనంతరం దేశవ్యాప్తంగా బలమైన కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు. నేడు అన్ని సీపీఎస్‌యూలు, పరిశ్రమల్లో ఐఎన్‌టీయూసీ సేవలందిస్తోందన్నారు. దేశంలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిస్థితి ప్రమాదభరితంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని వాపోయారు. దీనిపై జాతీయ స్థాయిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఏకమై పోరాటానికి సిద్ధమవుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు కొండారెడ్డి, వలీ ఉద్దీన్, మహిపాల్ రెడ్డి, శ్రీరాములు నాయక్, గంగాధర్, రాంచందర్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, ఉద్యోగులు

బీజేపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా అరుణ్



అరుణ్‌కుమార్

హైదర్‌నగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి సుభాష్‌చంద్రబోస్ శనివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆయన అన్నారు. అందరితో కలిసి బీజేపీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ప్రధాని మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కాలనీ వాసులు, అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

మౌలిక వసతుల కల్పనకు కృషి

- హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్‌లోని లేక్‌వ్యూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ లేక్‌వ్యూ కాలనీలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేక్‌వ్యూకాలనీలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఎఫ్ఐ సంజీవరావు, ఎలక్ట్రికల్ సుధాకర్, వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర, వాటర్ లైన్‌మెన్ శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మక్తా చెరువుకు మహర్దశ

- సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
- ప్రారంభమైన అభివృద్ధి పనులు
- త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి

మియాపూర్, మే 3(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అతి పెద్ద చెరువుల్లో ఒకటిగా గుర్తింపు పొందిన మక్తా చెరువుకు మోక్షం లభించింది. నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువుల పరిరక్షణ, సుందరీకరణ చేపడతామని, నీటి నిల్వలు పెంచి చెరువులను అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మక్తా చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. జీహెచ్ఎంసీ నిధులతో పాటు మల్లికావార్డ్ ఫౌండేషన్ సహకారంతో మక్తా చెరువు రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటికే పనులు ప్రారంభించిన జీహెచ్ఎంసీ చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధులతో పాటు జీహెచ్ఎంసీ రూ.1.93 కోట్లు కేటాయించింది. దీంతో అనేక దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉంటూ పూడుకుపోతున్న చెరువు నూతన శోభను సంతరించుకోనుంది. చెరువు పనులు ప్రారంభమవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు ఆనుకుని వాకింగ్ ట్రాక్, పార్కు నిర్మాణం, మొక్కల పెంపకం, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. చెరువును శుభ్రం చేసి గుర్రపుడెక్కల తొలగింపు చేపడుతున్నారు. డ్రైనేజీ నీరు కలవకుండా ప్రత్యేక కాల్వ నిర్మాణం చేపడుతున్నారు.


చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క


డ్రైనేజీ నీటి మళ్లింపు కోసం జరుగుతున్న నిర్మాణ పనులు

ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం



మక్తా చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. స్థానికులకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి డివిజన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నాం. ముఖ్యంగా నీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మక్తా చెరువు ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం.

- ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ కార్పొరేటర్

గతంలో తాగునీటి అవసరాలకు..

ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కృషితో చెరువు పనులు ప్రారంభమయ్యాయి. చెరువు అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. దశాబ్దాల క్రితం మక్తా చెరువును తాగునీటి అవసరాలకు ఉపయోగపడేది. సాగుకు సైతం వినియోగించేవారు. స్వచ్ఛమైన నీటి వల్ల భూగర్భ జలాలు పుష్కలంగా ఉండేవి. రానురాను చెరువు పూడుకుపోయింది. కాలుష్యం బారిన పడింది. ఇప్పుడు తిరిగి అభివృద్ధి చేస్తుండడం అభినందనీయం.

- దయానంద్ ముదిరాజ్, మక్తా మహబూబ్‌పేట్


కాలనీవాసులు, అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

లేక్‌వ్యూ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ లేక్‌వ్యూ కాలనీలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేక్‌వ్యూ కాలనీ సమస్యలపై స్థానికులు, అధికారులతో కలిసి కాలనీలో పర్యటించామని, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో అన్నిరకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఎఫ్ఐ సంజీవరావు, వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

కొనసాగుతున్న వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

భెల్‌కాలనీ, మే 3(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శనివారం నిత్యపూజలతో పాటు, అభిషేకాలు నిర్వహించారు. యాగశాలలో వెంకటేశ్వర మూలమంత్ర హోమం, మహా సుదర్శన హోమం, లక్ష తులసి పూజ, నవగ్రహ హోమం తదితర పూజలు జరిగాయి. సాయంత్రం నిత్య హోమం, విశేష పారమాత్మిక హోమం, చతుర్వేద స్వస్తి, నీరాజన మంత్రపుష్పం చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను గరుడవాహనంపై అలంకరించి దేవాలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఆలయ అర్చకులు రామకృష్ణమాచార్యులు, శ్రీకాంత్ వేడుకలను పర్యవేక్షించారు.

సుబ్రమణ్యస్వామి ఆలయంలో తిరునక్షత్ర పూజలు..

భెల్‌కాలనీ, మే 3(ఆంధ్రజ్యోతి): వైశాఖశుద్ధ షష్ఠి పర్వదినం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో శనివారం తిరునక్షత్రపూజలు నిర్వహించారు. ఉదయం గర్భాలయంలో స్వామివారి మూల విగ్రహాలకు విశేష ఫల పంచామృతాభిషేకం, విశేష అర్చన షష్ఠి మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారి మహామండపంలో సుగంధ పుష్పాలతో అలంకరించిన పీఠంపై శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్

హైదర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి సుభాష్‌చంద్రబోస్ చేతుల మీదుగా అరుణ్‌కుమార్‌కు నియామకపత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేస్తానని, తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


అరుణ్‌కుమార్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవికుమార్‌యాదవ్

చలివేంద్రం ప్రారంభం

హైదర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగ్ కళామందిర్ బస్టాప్‌లో వీరూయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షుడు, బీజేపీ నాయకులు, బీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.


కమ్యూనిటీహాల్ సమస్యల పరిష్కారంపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కమ్యూనిటీహాల్‌లో సమస్యలు పరిష్కరించాలి

- బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లోని అంబేద్కర్ భవన కమ్యూనిటీ హాల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం బాలానగర్ డివిజన్‌లోని రాజూ కాలనీలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. కమ్యూనిటీ హాలులో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలు భవనాన్ని సద్వినియోగం చేసుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, బీఆర్ఎస్ నాయకులు కృష్ణమూర్తి, అసోసియేషన్ సభ్యులు నర్సింగ్‌రావు, సురేశ్ కుమార్, పవన్, వెంకట్‌రాజ్, రాము, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, మే 3(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ డివిన్‌లో రూ.2.28 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని డాక్టర్ రెడ్డీస్‌కాలనీ, కృష్ణసాయి ఎన్‌క్లేవ్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రశాంత్‌నగర్, న్యూ ప్రశాంత్‌నగర్‌లో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. రోడ్ల పనులు వెంటనే ప్రారంభించి గడువులోగా పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీల్లో పార్కులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడ బిడ్డల వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కూకట్‌పల్లి వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి(పార్ట్) డివిజన్లకు చెందిన పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. 71 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.71.08 లక్షల విలువైన చెక్కులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. పేదింటి ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, అష్రాఫ్, బాలనర్సయ్య, అక్కిరెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

- బీహెచ్ఈఎల్ నేషనల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రెహమాన్


కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, ఉద్యోగులు

భెల్‌కాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల పరిరక్షణ, సాధన కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘం బీహెచ్ఈఎల్ నేషనల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రెహమాన్ పేర్కొన్నారు. ఐఎన్‌టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని యూనియన్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం 3 మే 1947లో ఐఎన్‌టీయూసీ ఏర్పడిందని, అనంతరం దేశవ్యాప్తంగా బలమైన కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు. నేడు అన్ని సీపీఎస్‌యూలు, పరిశ్రమల్లో ఐఎన్‌టీయూసీ సేవలందిస్తోందన్నారు. దేశంలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిస్థితి ప్రమాదభరితంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని వాపోయారు. దీనిపై జాతీయ స్థాయిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఏకమై పోరాటానికి సిద్ధమవుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు కొండారెడ్డి, వలీ ఉద్దీన్, మహిపాల్ రెడ్డి, శ్రీరాములు నాయక్, గంగాధర్, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, రాంచందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు
- వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ఓల్డుబోయినపల్లి, మే 3 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్ఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల ఫౌండర్ మర్రి లక్ష్మారెడ్డి సూచించారు. ఎముకలు, కండరాలు ధృఢంగా ఉండాలంటే వెయిట్ లిఫ్టింగ్ లాంటి వ్యాయామం చేయాలని వారు అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ మల్లికార్జునాకాలనీ భాగ్యశ్రీ గార్డెన్‌లో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ -2025, తెలంగాణ ఓపెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. వెయిట్ లిఫ్టింగ్‌లో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. అనంతరం క్రీడాకారులకు ఆల్‌దిబెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు రమేశ్‌బాబు, కోశాధికారి శేషయాదవ్, అనిల్ యాదవ్, అరుణ్‌యాదవ్, విక్రమ్, రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు ఇర్ఫాన్, హరినాథ్, కర్రె జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కృష్ణారావును సత్కరిస్తున్న క్రీడా పోటీల నిర్వాహకులు

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కూకట్‌పల్లి, మే 3(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం లాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో మూసాపేట డివిజన్ మోతినగర్‌కు చెందిన సుదర్శన్ బాబుకు మంజూరైన రూ.3లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

శ్మశానవాటిక సమస్యకు పరిష్కారం

కేపీహెచ్‌బీకాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు హామీనిచ్చారు. చెరువుల్లోని పూడికతీత మట్టిని బాలాజీనగర్ డివిజన్‌లోని సేవాలాల్ నగర్‌ను ఆనుకుని ఉన్న శ్మశానవాటికలో డంపు చేశారు. సమస్యను సేవాలాల్‌నగర్, రాఘవేంద్రకాలనీ, కైత్లాపూర్ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావుతో కలిసి శనివారం శ్మశానవాటికను ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించారు. తక్షణమే ఇక్కడ ఉన్న మట్టిని తొలగించాలని అధికారులను ఆయన ఆదేశించారు. శ్మశానవాటిక చుట్టూ ప్రహరిగోడ నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రతన్, కైలా, భీమారావు, స్వామిగౌడ్, యాదయ్య, సంతోశ్, వీరప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, జడ్సీ హేమంత్ సహదేవరావు

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

గచ్చిబౌలి, మే 3(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవరావు గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు జరుగుతున్న ఫేజ్-2 శిల్పాలేఔట్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ నెల చివరి నాటికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్‌రోడ్ పూర్తవుతుందని ప్రాజెక్టు ఇంజనీర్లు ఆయనకు వివరించారు. హైటెక్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లైఓవర్, అండర్‌పాస్ స్థలాన్ని సైతం కమిషనర్ కర్ణన్ పరిశీలించారు. మల్కం చెరువు వద్ద పారిశుధ్యం, వీధి కుక్కల బెడద గురించి వాకర్లు ఫిర్యాదు చేయగా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీ ప్రశాంతి, ఎస్ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిల్లింగ్ స్టేషన్‌లో అందుబాటులోకి సీఎన్‌జీ



గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో కొత్తగా సీఎన్‌జీ సేవలను సీపీ అవినాష్ మహంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ గజారవు భూపాల్, డీసీపీలు, బీపీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్, మే 3(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో మౌలిక వసతులేల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ 11వ డివిజన్ కేటీఆర్ కాలనీలో పార్కులో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని బస్తీల్లో 100 శాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అన్ని కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తూ, సమీప కాలనీల ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీ, మేనేజర్ పవన్‌కుమార్, మున్సిపల్ డీఈలు యూనిస్, వసంత, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, ఏఈ ప్రవీణ్, విద్యుత్ ఏఈ రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాచుపల్లిలో పర్యటన..

నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. కాలనీలో నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, పార్కు నిర్మాణం, శ్మశానవాటిక, ఆర్టీసీ బస్సు సౌకర్యం, లబ్ధిదారులకు నోటీసులు జారీ వంటి సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే దుండిగల్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు.

అస్తవ్యస్తంగా చిల్డ్రన్స్ పార్కు..!

ఎటుచూసినా చెత్తాచెదారమే ● అధ్వానంగా బాచుపల్లి హరిత వనం కాలనీ పార్కు


హరితవనం కాలనీలోని చిల్డ్రన్స్ పార్కు

నిజాంపేట్, మే 3 (ఆంధ్రజ్యోతి): చిన్న పిల్లల కోసం నిర్మించిన పార్కు లోపల ఏ మూలన చూసినా చెత్త చెదారమే దర్శనం ఇస్తోంది. పార్కు ముందు మాత్రం పెద్ద పెద్ద అక్షరాలతో నా నగరం.. నా గుర్తింపు డస్ట్ బిన్‌ల ఫొటోలతో గేటు ముందు గంభీరంగా కనపడుతోంది. ఇది ఎక్కడో కాదు.. నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలో 1వ డివిజన్, హరిత వనం కాలనీలోని చిల్డ్రన్స్ పార్కు. పిల్లలు ఆడుకోవడానికి సంబంధిత పరికరాలను అమర్చారు. గేటు ముందు నుంచి లోపలికి వెళ్లిన ప్రాంతం నుంచి చివరి వరకు అడుగడుగునా చెత్తే కనపడుతోంది. ఇలాంటి పార్కులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవలసిన కార్పొరేషన్ అధికారులకు ఇక్కడ అసలు ఒక పార్కు ఉందని తెలుసా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు వేసవి సెలవులతో పార్కులో ఆడుకోవడానికి వస్తుంటారు. కానీ అక్కడ ఉన్న చెత్త కారణంగా పార్కును ఉపయోగించుకోవడానికి వీలు లేకుండా పోయింది.


పార్కులో ఏ మూలన చూసినా పేరుకుపోయిన చెత్త


విరిగిపోయి ఉన్న ఊయల

ఇటీవల కాలికి గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ శనివారం ఎమ్మెల్సీని పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
- నిజాంపేట్, (ఆంధ్రజ్యోతి)

పట్టించుకునే వారే లేరు..



హరితవనం కేఆర్‌సీ కాలనీలో ఉన్న ఒకే ఒక చిల్డ్రన్స్ పార్కు అధ్వానంగా మారింది. వేసవి కాలంలో పిల్లలు చెట్ల కింద చల్లని వాతావరణం కోసం ఉదయం, సాయంత్రం వచ్చి పోతుంటారు. పేరుకు మాత్రం హరితవనం.. పార్కు లోపల మాత్రం అపరి శుభ్రంగా దర్శనం ఇస్తుంది. దీంతో పిల్లలు పార్కులో ఎక్కువ సేపు ఉండలేక పోతున్నారు. పట్టించుకునే వారు లేరు. పార్కును శుభ్రం చేస్తే బాగుంటుంది. **- శేఖర్, హరితవనం కేఆర్‌సీ కాలనీ**

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం


కేటీఆర్ కాలనీలో పార్కులో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


బాచుపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

నిజాంపేట్, మే 3(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో మౌలిక వసతులేల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ 11వ డివిజన్ కేటీఆర్ కాలనీలో పార్కులో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని బస్తీల్లో 100 శాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అన్ని కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తూ, సమీప కాలనీల ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీ, మేనేజర్ పవన్‌కుమార్, మున్సిపల్ డీఈలు యూనిస్, వసంత, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, ఏఈ ప్రవీణ్, విద్యుత్ ఏఈ రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాచుపల్లిలో పర్యటన..

నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. కాలనీలో నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, పార్కు నిర్మాణం, శ్మశానవాటిక, ఆర్టీసీ బస్సు సౌకర్యం, లబ్ధిదారులకు నోటీసులు జారీ వంటి సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే దుండిగల్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు.

రోడ్డు పాలవుతున్న తాగునీరు

కుత్బుల్లాపూర్, మే 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సురేందర్‌రెడ్డినగర్ నుంచి వెంకటేశ్వరనగర్ వెళ్లే చౌరస్తాలో వాల్వ్ వద్ద తాగునీరు లీకవుతూ రోడ్డు పాలవుతోంది. నీటిని వదిలిన ప్రతీసారి ఇలాగే జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. ఎండా కాలంలో ఎంతో విలువైన నీరు రోడ్డు పాలవుతుండడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయించి తాగునీటి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


లీక్ అవుతున్న తాగునీటి పైప్‌లైన్

విగ్రహాలు తొలగించారు.. మరమ్మతులు మరిచారు



షాపూర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణలో భాగంగా షాపూర్‌నగర్ గాజులరామారం చౌరస్తాలో రాజశేఖర్‌రెడ్డి, ఇందిరాగాంధీ విగ్రహాలను తొలగించారు. అయితే రోడ్డుకు మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డుపై గుంతలు పడి రాళ్లు పైకి తేలి ఉండడంతో ప్రమాదకరంగా మారింది. రోడ్డు విస్తరణ పనులు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ రోడ్డుపై ఉన్న గుంతను పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతిరోజూ ఇక్కడ ఏదో ఒక ప్రమాదం జరుగుతుందని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాపుల్లో ప్రైవేట్ బస్సుల నిలుపుదలతో ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, మే 3 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ బస్సుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. ఎక్కడ చూసినా రోడ్లపై నిలుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రధానంగా చింతల్‌లో బాలానగర్ వైపు, షాపూర్‌నగర్ వైపు వెళ్లే బస్టాండ్‌లతో పాటు గణేష్‌నగర్, శ్రీసాయినగర్, చంద్రానగర్‌లలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రోడ్లపై నిలుపుతున్నారు. ఆర్టీసీ బస్సులు నిలిపే బస్టాండ్‌లలో ఇలా నిలపడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


చింతల్ నుంచి షాపూర్ నగర్ వెళ్లే బస్టాండ్‌లో నిలిపిన ప్రైవేట్ బస్సులు

స్వగృహ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

గాజులరామారం, మే 3(ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను స్వగృహ అధికారులు, కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో నేలమట్టం చేశారు. గాజులరామారం గ్రామం సర్వేనెంబర్ 79/1లో గల ప్రభుత్వ స్థలాన్ని 2009లో రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ బోర్డు కేటాయించింది. అయితే 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆ స్థలాలపై పర్యవేక్షణ లేకుండా వదిలివేయడంతో కొందరు కబ్జా చేశారు. ఇటీవల కొందరు ఒక గది, ఒక షెడ్డును నిర్మించారు. ఈ క్రమంలో రాజీవ్ స్వగృహ ఏఈ నందకిషోర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఆర్ఐ ఖలీల్ పోలీసుల సహాయంతో ఆ నిర్మాణాలను శనివారం నేలమట్టం చేశారు. అయితే నిర్మాణదారులు ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నామని, పాత ఇళ్లను తొలగించి కొత్తవాటిని నిర్మించుకుంటున్నామని తెలిపారు. వాటిని అధికారులు కూల్చివేయడం వల్ల రోడ్డున పడ్డామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వగృహ అధికారులు కూల్చివేసిన అనంతరం మళ్లీ ఆ భూములు కబ్జాకు గురవకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.


స్వగృహ భూమిలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ బోర్డు

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

జీడిమెట్ల, మే 3(ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్‌లోని బస్తీల్లో నెలకొన్న సమస్యలపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. డివిజన్‌లోని అనేక కాలనీలు, బస్తీల్లో రోడ్లు, తాగునీటి కలుషితం, మురుగునీరు, నర్సాపూర్ హైవే నుంచి కాలనీకి వచ్చే ఎంట్రన్స్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, పుష్పగిరి బస్తీలో కమ్యూనిటీహాల్ తదితర సమస్యలపై కాలనీవాసులతో కలిసి బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎంఎస్ వాసు, డివిజన్ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనుభవం ఉన్నవారినే డ్రైవర్లుగా నియమించుకోవాలి


వాహనదారులకు సూచనలు చేస్తున్న సీఐ నాగరాజు

పేట్‌బషీరాబాద్, మే 3(ఆంధ్రజ్యోతి): వాహనాల యజమానులు అనుభవం ఉన్న డ్రైవర్లను నియమించుకోవాలని ట్రాఫిక్ సీఐ నాగరాజు సూచించారు. శనివారం కొంపల్లి పురపాలక సంఘంలోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో మోటారు డ్రైవింగ్ స్కూల్ వాహనాల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు, వాహనాల కండీషన్‌ను సీఐ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మోటారు వెహికిల్ చట్టం ప్రకారం అనుభవం ఉన్న డ్రైవర్స్‌నే నియమించుకోవాలని, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు వాహనాలను నడిపేందుకు అనుమతించవద్దన్నారు. ఆర్‌టీఓ అధికారుల నుంచి ఫారమ్ 11ను పొందాలని, వారికి కనీసం రెండు సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం, వాహనానికి సంబంధించిన మెకానిజం పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, మోటార్ డ్రైవింగ్ స్కూల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

షాపూర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ మార్కెట్ రోడ్డులో బీజేపీ సూరారం డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేపట్టడం మంచి పరిణామన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డి, నాయకులు భానుచందర్, తిరుపతి దాస్, జైవంత్, నరసింహ, జోగిని రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. జీకూరు కనకయ్యకు రూ.55వేలు, వంగ శ్రావణికి రూ.47,500, తుమ్మల వంశీకి రూ.60 వేలు, ఏపూరి రాధికకు రూ.60వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యమందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

గంజాయి సేవిస్తున్న ఐదుగురి అరెస్ట్

గాజులరామారం, మే 3 (ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. సూరారం ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. సూరారం సాయిబాబానగర్‌కు చెందిన ఎండీ హిమామ్ అలియాస్ టింకు, అస్లాం అలీ, సోయల్ , దీపక్, ప్రవీణ్‌కుమార్ శనివారం సాయిబాబానగర్‌లో ఓపెన్ ప్లేస్‌లో గంజాయిని సేవిస్తున్నట్లు పోలీసులకు స్థానికుల ద్వారా సమాచారం అందింది. ఎస్ఐ వెంకటేష్ తమ సిబ్బందితో కలిసి గంజాయి సేవిస్తున్న వారిని అరెస్ట్ చేసి విచారించగా కర్ణాటకలోని రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు పోలీసులకు తెలిపారు. అనంతరం వారి రక్త నమూనాల కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థికి సన్మానం



ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థి భరత్ రాథోడ్‌ను సన్మానిస్తున్న రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్.
- పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి)

నేడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

దుండిగల్, మే 3 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు అనిల్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు గౌరవ అతిథులుగా మోతుకుపల్లి నర్సింహులు, గొండిడి సునీతా మహేందర్‌రెడ్డి, నగేష్ హాజరవుతారని మారయ్య తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి సంజీవని సీఎం సహాయనిధి

● కాంగ్రెస్ పార్టీ నేత హన్మంత్‌రెడ్డి


ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, మే 3(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి ఆపదలో ఉన్నవారికి సంజీవనిలాంటిదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. సీఎం సహాయనిధి కింద మంజూరైన ఎల్ఓసీ పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి


వంశీకృష్ణ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మే 3 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పద స్థితిలో యువకుడు ఉరి వేసుకొని మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళంకు చెందిన బీంపల్లి వంశీకృష్ణ (26) ఉపాధి నిమిత్తం వలస వచ్చి నగర శివారులోని జీడిమెట్ల అంగడి పేటలో నివాసం ఉంటూ ఎలక్ట్రీషన్ పనులు చేసుకుంటున్నాడు. గత సంవత్సరం పోక్సో కేసులో వంశీకృష్ణ జైలుకు వెళ్లి వచ్చాడు. శనివారం తాను ఉంటున్న ఇంట్లోనే దూలానికి చీరతో అతడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వంశీకృష్ణ జైలుకు వెళ్లి వచ్చి మనస్తాపంతో మృతి చెందాడా? మరేమైనా ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు.. మట్టి తరలింపు

● వరుస కథనాలతో కదిలిన కార్పొరేషన్ అధికారులు

● ఆంధ్రజ్యోతికి స్థానికుల కృతజ్ఞతలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిజాంపేట్, మే 3(ఆంధ్రజ్యోతి): దడ పుట్టిస్తున్న మ్యాన్‌హోల్స్, మరొకటి పనులు పూర్తికాక అగచాట్లు అనే శీర్షికన శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి కార్పొరేషన్ అధికారులు స్పందించారు. కమిషనర్ సాబేరు అలీ ఆదేశాలతో మేనేజర్ పవన్‌కుమార్, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్ బండారి లే-అవుట్‌లో అస్తవ్యస్తంగా మారిన మ్యాన్‌హోల్స్‌ను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయించారు. అదేవిధంగా గ్రామంలోని పోస్టాఫీసు రోడ్డులో రోడ్డు తవ్వకం కోసం కుప్పలుతెప్పలుగా వేసిన మట్టిని టిప్పర్ల ద్వారా తరలించారు. ఈ రోడ్డు పనులు కూడా శనివారం నుంచి మొదలయ్యాయి. రెండు, మూడు రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని మున్సిపల్ మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ఏ ప్రాంతంలోనైనా సమస్యలను గుర్తించిన వారు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని మేనేజర్ సూచించారు.


సాయినగర్‌లో డ్రైనేజీ కోసం తవ్విన గుంతల్లో కొనసాగుతున్న పనులు



బండారి లే-అవుట్‌లో మరమ్మతులు చేసిన మ్యాన్‌హోల్



నిజాంపేట్ పోస్టాఫీసు రోడ్డులో మట్టిని తరలిస్తున్న టిప్పర్లు

సాయినగర్‌లో..

'రెండు నెలలుగా దారి లేక అవస్థలు' అనే శీర్షికన ఏప్రిల్ 30న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సదరు కాంట్రాక్టర్లను పిలిపించి సాయినగర్‌లో ఆగిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అందుకు సంబంధిత కాంట్రాక్టర్ వెంటనే కూలీలతో సాయినగర్‌లో ప్రమాదకరంగా తవ్విన గుంతలను పూడ్చి, పైప్‌లైన్ వేసే పనులను ప్రారంభించారు.